అగ్ని ప్రమాద బాధిత విద్యార్థికి యుటిఎఫ్ సాయం

విద్యార్థికి ఆర్థికసాయం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-అంబాజీపేట

ఇరుసుమండలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి గురాని జశ్వంత్‌కి అంబాజీపేట మండల యుటిఎఫ్ ఆద్వర్యంలో ఉపాధ్యాయులు రూ.39, 300 రూపాయలు విరాళాన్ని శనివారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.నారాయణమూర్తి, జి.రాంబాబు, బి.సత్యనారాయణ, బిఆర్ఎల్.శ్రీనివాస్, బి.విజయ్ కుమార్, బివి.శ్రీ సత్యలు పాల్గొన్నారు.

పెరుగుతున్న బియ్యం ధరలు

- ఏడాదిలోనే కిలోకు రూ.10పైగా పెరుగుదల
- వరి సాగు తగ్గడమే కారణమంటున్న వ్యాపారులు
- సామాన్య, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం
- తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న బియ్యం

ప్రజాశక్తి-రాజోలు

సన్నబియ్యం ధరలు దడ పుట్టిస్తున్నాయి.. జిల్లావాసులను హడలెత్తిస్తున్నాయి.వాటిని కొనాలంటేనే సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆలోచించాల్సి వస్తోంది. మార్కెట్లో 26 కిలోల సూపర్‌ఫైన్ రకం బియ్యం బస్తా హోల్‌సేల్ ధర రూ.1,325 నుంచి రూ.1,550కి పెరిగింది. రిటైల్‌గా రూ.1,600 నుంచి రూ.1,625కు విక్రయిస్తున్నారు. అదే విధంగా ఫైన్ బియ్యం ధర రూ.1,160 నుంచి రూ1,350కు పెరిగింది. మధ్యస్థ రకం రూ.1,250కు అమ్ముతున్నారు. సాధారణ రకం ధర రూ.900 నుంచి రూ.వెయ్యి వరకు పెరిగింది. ఈ ఏడాది జనవరితో పోల్చుకుంటే ప్రతి కిలోకు రూ. 10 చొప్పున బియ్యం ధర పెరిగిందని , ఇలా అయితే ఎలా కొనుగోలు చేయగలమని జిల్లావాసులు ఆవేదన చెందుతున్నారు.

కాగా ఎక్కువ కాలం నిల్వ ఉండి రంగుమారిన బియ్యాన్ని కూడా కేజీ రూ.35కు తక్కువ కాకుండా వ్యాపారులు విక్రయిస్తున్నారు. బియ్యం రకాన్ని బట్టి కిలో ధర రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతోంది. గత ఏడాది కిలో ధర రూ.30 నుంచి రూ.40 ఉండగా.. ఇప్పుడా పరిస్థితి లేదు. దీంతో వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సాధారణ రకం బియ్యం మాత్రమే రూ.40కు విక్రయిస్తున్నారు. ఫైన్ రకాల బియ్యం ధరలు కిలో రూ.50 తక్కువకు లభించడం లేదు. గత ఏడాది కిలో రూ. 50 నుంచి రూ.45 మధ్య ఉన్న బియ్యం ఇప్పుడు రూ.55గా చెబుతున్నారు. సన్నబియ్యం కిలో ధర రూ.64గా ఉంది. ప్రస్తుతం బాస్మతి రైస్ కిలో ధర రూ.120 పైబడి పలుకుతుంది. రోజురోజుకూ బియ్యం ధరలు పెరుగుతండడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని.. సంబంధిత అధికారులు స్పందించి బియ్యం ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

తరలి పోతున్న రేషన్ బియ్యం

జిల్లాలో కొంతమంది రేషన్ బియ్యం కొనుగోలే ప్రధాన వ్యాపారంగా పెట్టుకుంటున్నారు. రావులపాలెం, రామచంద్రాపురం, అమలాపురం, కొత్తపేట,మలికిపురం, రాజోలు తదితర మండలాల్లోని గ్రామాల్లోకి వెళ్లి కార్డుదారుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. వాటిని కాస్త ఎక్కువ ధరకు మిల్లులకు విక్రయిస్తున్నారు. ఈ బియ్యాన్నే పాలిష్ చేసి సన్నాల రూపంలో తిరిగి మార్కెట్లోకి దించుతున్నారు. కిలో రూ.35 నుంచి రూ.40 వరకు విక్రయిస్తున్నారు. ఒడిశాకు కూడా ఈ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి కొందరు వ్యాపారులు లాభాలు ఆర్జిస్తున్నారు. దాడుల్లో అధికారులు పిడిఎస్ బియ్యం పట్టుకుంటున్నా.. వారు మారడం లేదు. యథేచ్ఛగా రేషన్ బియ్యం తరలిస్తూ.. రెండు చేతులా సంపాదిస్తున్నారు.

తగ్గిన దిగుబడి కారణంగా..

పూర్తిస్థాయిలో సాగునీరు అందని కారణంగా జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో వరి పంట ఎండిపోయింది. దిగుబడులు బాగా తగ్గిపోయాయి. సాగునీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వరి కాస్త పండినప్పటికీ.. రైతులకు మాత్రం పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదు. నిబంధనలు ఎలా ఉన్నా.. జిల్లాలో పంట ఎండిపోయిన ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు కోనసీమ జిల్లాలకు చెందిన కొంతమంది మిల్లర్లు ఇప్పటికే పలు మండలాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. పంట మడుల్లోనే ధాన్యం కొనుగోలు చేపడుతున్నారు. వరి కోత నుంచి ధాన్యం శుభ్రం చేసే వరకు వ్యాపారులే అన్నీ చూసుకుంటున్నారు. దిగుబడి వచ్చిన మొత్తాన్ని రైతు ఆధ్వర్యంలోనే తూకం వేసి కొనుగోలు చేస్తున్నారు. దీంతో కొంతమంది రైతులు తమ అవసరాలను బట్టి విక్రయించుకుంటున్నారు. కొందరు వ్యాపారులు ఈ ధాన్యాన్ని సన్నబియ్యంగా మార్చి మార్కెట్లో విక్రయించనున్నారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో సన్న బియ్యం ధర మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. దీనిపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

ధరల పెరుగుదలపై సర్వత్రా ఆందోళన



నిత్యావసరాలు, బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. నిత్యావసర సరుకుల ధరలు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. పప్పుల ధరలు కొండెక్కాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సర్కారు స్పందించి.. ధరల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి.పేదలు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిత్యవసర సరుకుల ధరలు తగ్గించి మార్కెటింగ్ వ్యవస్థను ప్రతిష్టపరిచాలి. బ్లాక్ మార్కెటును అరికట్టి పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించాలి.

-కారెం వెంకటేశ్వర రావు, సిపిఎం జిల్లా కన్వీనర్

సిఎస్ దృష్టికి రైతుల సమస్యలు

రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సిఎస్, జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మిచౌంగ్ తుపాను కారణంగా జరిగిన పంట నష్టం, రైతుల సమస్యలను ఎంఎల్ఎ జగ్గిరెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా సిఎస్ కెఎస్.జవహర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.పంటలు, రైతుల సమస్యలను ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపు గురైన పంటలను ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన ముందుగా వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మిచౌంగ్ తుపాను కారణంగా అకాల వర్షాల వల్ల కొత్తపేట నియోజకవర్గ రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను స్థానిక ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ముంపు గురైన విషయాన్ని ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. లొల్ల, మెర్లపాలెం గ్రామాల్లో రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న పంట పొలాల వద్దకు ఆయనను తీసుకొని వెళ్లారు. తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను, పంట నష్టం జరిగిన విధానాన్ని, పంట కాలువల ఆధునీకరణలో భాగంగా చేపట్టవలసిన పనులను, పంట నష్టం నమోదు తదితర అంశాలను ప్రధాన కార్యదర్శికి ఎంఎల్ఎ జగ్గిరెడ్డి వివరించారు. పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం తదితర విషయాల్లో చేపట్టిన తక్షణ చర్యల విషయమై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్పర్సన్ సాకా మణికుమారి ప్రసన్నకుమార్, ఎంపిపి మార్గాన గంగాధర్, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, ఆర్‌డిఒ ముక్కంటి, ఎంపిడిఒలు నాతి బుజ్జి, ఉమామహేశ్వరరావులు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ఉపాధి హామీ వేతనదారులు తదితరులు ఉన్నారు.

వెంకన్న దర్శించుకున్న సిఎస్

వాడపల్లి వెంకటేశ్వర స్వామిరిని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి మరియు కలెక్టర్ హిమాన్షు శుక్లా, స్థానిక ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డితో కలిసి శనివారం దర్శించుకున్నారు. అర్చకులు వేద పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాలను అందజేశారు. తొలితగా ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఇఒ ముదునూరు సత్యానారాయణ రాజు, ధర్మకర్త మండలి సభ్యులు సిఎస్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

11న ఆత్మీయ మహాసభ : ఎంఎల్‌సి బొమ్మి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సిబొమ్మి ఇజ్రాయిల్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురంలో ఈ నెల 11న మాదిగ ఉపకులాల రాజకీయ ఆత్మీయ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎల్‌సి, ఎపి ఎస్‌సి సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులు, మాదిగల పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఆయన అధ్యక్షతన శనివారం స్థానిక ప్రీతి ఫంక్షన్ హాల్లో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ ఈ సభకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల మాదిగ మాదిగ ఉప కులాల పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంపీలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్లు, వివిధ హోదాల్లో ఉన్న మాదిగ ప్రజాప్రతినిధులు ఈ సభలో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో చెట్ల సత్యనారాయణ, మంద గాంధీ, చెట్ల రామారావు, ఆకుమర్తి సత్యనారాయణ,లుటుకుర్తి సత్యనారాయణ, మోకాటి దుర్గారావు, ఆకుమర్తి సత్య నారాయణ,పెదపూడి ఏడుకొండలు,పెదపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

దాతకు చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి-మామిడికుదురు.

అప్పనపల్లి బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పలువురు దాతలు శనివారం విరాళాలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. పాశర్లపూడి బాడవ వాసులు కొర్ల పాటి వీర రాఘవులు నాగవేణి దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రామారావు, సీతమహాలక్ష్మీ దంపతులు ప్రతీ ఏటా ముక్కోటి ఏకాదశి రోజున అన్నదానం జరిపించేందుకు రూ.50,116 విరాళం ఇచ్చారు. రన్నారు. ఉప్పలగుప్తం మండలం సీతారామ పురం వాసులు జంగా సత్యానారాయణ మూర్తి, సుజాత దంపతులు ఫిబ్రవరి 23న పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం జరిపేందుకు రూ.10,116 విరాళం గా ఇచ్చారన్నారు. శనివారం వివిధ సేవలు ద్వారా రూ.2,96,620, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.1,94,398, చీరలు వేలం ద్వారా రూ.28వేలు మొత్తం రూ.5,19,098 . ఆదాయం వచ్చిందన్నారు. 6,581మంది స్వామి వారిని దర్శించుకోగా 5,694మంది అన్న ప్రసాదం స్వీకరించారన్నారు. దాతలకు ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

విత్తనాలవారిపాలెం రోడ్డు నిర్మించాలి

సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తుల నిరసన

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - కాట్రేనికోన

పల్లంకర్రు గ్రామపంచాయతీ పరిధి విత్తనాలవారిపాలెం రోడ్డు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులు నిరసన తెలిపారు. విత్తనాలువారిపాలెం సుమారు ఒక కిలోమీటర్ వరకు రోడ్డు అధ్వానంగా ఉందని గ్రామస్తులు అన్నారు. ప్రతి నెలా తీసుకునే రేషన్ కూడా గ్రామానికి రావడం లేదన్నారు. కిలోమీటరు దూరం వెళ్లి రేషన్ తెచ్చికుంటున్నామని అన్నారు. వద్ధులు, వికలాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చెందారు. మా గ్రామానికి ఆటో కూడా రావడం లేదని మాలో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే మోటార్ సైకిల్‌పై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ రోడ్డు నిర్మాణం చేయాలని పోరాటం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం పార్టీ నాయకులు మారినప్పటికీ మా ఊరికి రోడ్డు నిర్మాణం జరగడం లేదన్నారు. ప్రస్తుతం ఎంఎల్ఎగా ఉన్న పొన్నాడ సతీష్‌కుమార్ అనేకసార్లు రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారని అయినప్పటికీ ఇప్పటికీ రోడ్డు నిర్మాణ: ప్రారంభం కాలేదన్నారు. గ్రామ ప్రజలందరూ కలిపి నాలుగు సార్లు పైనే అమలాపురంలో ఎంఎల్ఎ పొన్నాడ ఇంటికి వెళ్లి కలిసి మా పరిస్థితి విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

పాలకులకు చిత్తశుద్ధి లేదు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ ప్రజలతో మాట్లాడి వాళ్ల ఇబ్బందులు తెలుసుకున్నారు. విత్తనాలవారిపాలెం ఇది గిరిజన ప్రాంతం కాదని పలంకూరు సెంటర్ దగ్గరలోనే ఉందని కిలోమీటరు దూరం రోడ్డు నిర్మాణం చేయడానికి పాలకుల చిద్దశుద్ది లేదన్నారు. కిలోమీటరు దూరం వెళ్లి రేషన్ తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో గ్రామ ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి విత్తనాలవారిపాలెం రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కారం మార్గంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో విత్తనాల శ్రీనివాసరావు, దొంగ వెంకటేశ్వరరావు, కాశి వినేష్, కాశీ మహాలక్ష్మి, విత్తనాలు సత్యవతి, విత్తనాల అప్పయ్యమ్మ, విత్తనాల వెంకటలక్ష్మి, విత్తనాల కనకదుర్గ, గుబ్బల సత్యవతి, విత్తనాలు సత్తిపండు, విత్తనాల త్రిమూర్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిరసన

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-కొత్తపేట

తడిసిన ధాన్యాన్ని నిబంధనలు పక్కన పెట్టి మద్దతు ధరకు, వెంటనే కొనాలని కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయం వద్ద రైతులతో కలసి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు నిరసన తెలియజేశారు. మిచౌంగ్ తుపానుతో నష్టపోయిన పంటలు అంచనా వేసి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని కోరుతూ ఆర్‌డిఒ కార్యాలయంలో సత్యానందరావు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రైతులకు పంట నష్టపరిహారంగా హెక్టారుకు రూ.30 వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సత్యానందరావు డిమాండు చేశారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యంతో రైతుల ధర్నా

తడిసిన ధాన్యాన్ని నేరుగా మేము కొంటాం అంటూ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. రైతులు దగ్గరలో ఉన్న రైస్ మిల్లర్లకు ధాన్యం విక్రయించడానికి వెళ్లారు. అయితే మిల్లర్లు ధాన్యాన్ని కొనేందుకు నిరాకరించడంతో రైతులు స్థానిక పలివెల వంతెన వద్ద రోడ్డుపై తడిసిన ధాన్యం బస్తాలతో శనివారం రాత్రి నిరసన తెలిపారు. దీంతో గంటసేపు రోడ్డుపై వాహనాలు నిలిచి పోవడంతో కొత్తపేట తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు వచ్చి రైతులతో చర్చించి హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, సాదే శ్రీనివాస్ బూసి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేశారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

వన సమారాధన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంతకాలనీలో వైసిపి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన నిర్వహించనున్నారు. వనసమారాధన ఏర్పాట్లను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైసిపి నేత రెడ్డి రాజబాబు, పార్టీ నాయకులు కొమ్ము రాంబాబు, పతివాడ రమణ, పోతంశెట్టి వరప్రసాద్, ముమ్మిడివరపు బాపిరాజు, పెంకే గంగాధర్, పిల్లి శ్రీనివాస్, మొండి మురళి తదితరులతో కలిసి శనివారం పరిశీలించారు. భోజనశాలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ నియోజక వర్గంలోని మూడు మండలాల ప్రజలంతా విచ్చేయలని ఆహ్వానించారు. జబర్దస్త్, ఆర్కెస్ట్రా, లక్కీ డిప్ వంటి వినోద కార్యక్రమాలను తిలకిస్తూ రోజంతా ఆనందంగా గడపాలని అభిలషించారు.

నీట మునిగిన వరి చేల పరిశీలన


అమలాపురం మండలం రెడ్డిపల్లిలో నీట మునిగిన చేలను పరిశీలిస్తున్న ప్రవీణ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వరిచేలను సేవరత్న, ఆదర్శ రైతుల సంఘం మాజీ కార్యదర్శి కరాటం ప్రవీణ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి చేలు ఎక్కువ రోజులు నీటిలో ఉండటం వల్ల మొలకలు వచ్చి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన చెందారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరి పెట్టుబడులు పెట్టామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేలంగి అబ్బులు, చుట్టుగుల్ల యేసు, తవిటిక శ్రీను, నల్ల సతీష్, దొరబాబు, నెల్లి వెంకటలక్ష్మి, రేలంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం తుపాను కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపు బారిన పడిన వరి పంట నీటిలోనూ నానుతున్నాయి. ముంపు నీరు ముందుకు వెళ్లే దారి లేకపోవడంతో వారం రోజుల నుంచి ర్యాలీ మెర్లపాలెం లొల్ల ఉచ్చలి వెలిచేరు పేరవరం అంకంపాలెం తదితర గ్రామాల్లో పంట పొలాల్లో వరి నేలకొరిగి నీటిలోని నానుతోంది. సుమారు 1500 ఎకరాల లలో వరి పంట నీట మునిగింది.


మండపేట ఏడిద రోడ్డులో పగలే వెలుగుతున్న వీధిలైటు

పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, నాణ్యమైన వెలుగులు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎల్ఇడి వీధి దీపాలను ఏర్పాటు చేసింది. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వీధి దీపాలు, రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. అనేక సమయాలలో రాత్రి, పగలు తేడాలేకుండా విద్యుత్ దీపాలు వెలగడంతో విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. నిత్యం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏదో ఒక ప్రాంతంలో ఈ వీధి దీపాలు ఇలాగే వెలుగుతుంటాయని స్థానికులు చెబుతున్నారు. మండపేట ఏడిద రోడ్డులో కొన్ని లైట్లు పగలు వెలుగుతుండగా మరికొన్ని లైట్లు మరికొన్ని రాత్రులు వెలగడంలేదని స్థానికులు చెబుతున్నారు.

లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం

లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ ల ముఖ్య ఉద్దేశ్యం అని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ లో 317 కేసులు పరిష్కరించినట్లు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటిలో 13 ఒఎస్ మనీ కేసులు ద్వారా రూ.38.73 లక్షలు, ఒఎస్ టైటిల్ 3, ఏటిసి 1, ఎన్ఐ యాక్ట్ 3 కేసుల ద్వారా రూ.6.20 లక్షల, ఎంసి కేసు ద్వారా రూ.10 లక్షలు, క్రిమినల్ ఎంపిఎంసి 2 కేసుల ద్వారా రూ.23.50 లక్షలు, క్రిమినల్ ఎంపి డివిసి ద్వారా రూ.12.50 లక్షలు, ఐపిసి సిసి కేసులు 52 ద్వారా రూ.4.93 లక్షలు, ఎక్సైజ్ కేసులు 90, అడ్మిషన్ కేసులు 80 ద్వారా రూ.7.63 లక్షలు, బిఎస్ఎన్ఎల్ పిఎల్ సి కేసులు 13 ద్వారా రూ.17 వేల 933, బ్యాంకు పిఎల్ కేసుల 5 ద్వారా రూ.2.33 లక్షలు, ఎస్టిసి కేసులు 53 ద్వారా రూ.10,600 వెరసి మొత్తం రూ.1 కోటి 6 లక్షల 15 వేల 53 ం అపరాధ రుసుము వసూలు చేసినట్లు మేజిస్ట్రేట్ తెలిపారు. ఈ అదాలత్ లో బార్ ప్రెసిడెంట్ కెఎల్‌వి ప్రసాద్, ఎజిపి టి.శాంతి సుధ, సీనియర్ అడ్వకేట్స్ రెడ్డి సత్యనారాయణ మూర్తి, దొనిపాటి ఆంజనేయులు, తదితరులతో పాటు పోలీసులు కక్షిదారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

అతను అంతకంటే ప్రమాదం
అవినీతి భూతాన్నే మింగేశాడు..!

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

గురువుదంపతులతో ప్రభుత్వజూనియర్ కళాశాలపూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 1999-2010వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక శనివారం ఘనంగా నిర్వహించారు. పాశర్లపూడి శ్రీరామ్ నగర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. పూర్వవిద్యార్థులు అంతా ఉద్యోగ, ఉపాధి పేరిట వివిధ రాష్టాలు, దేశాలలో సిర పడ్డారు. ఆనాడు చదువు నేర్పిన అధ్యాపకులు అయిన విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు, రమాదేవి దంపతులను ఘనంగా సత్కరించారు. అందరూ కుటుంబ సభ్యులతో సహఫంక్తి భోజనాలు చేశారు. అనంతరం సాంస్కృతి క కార్యక్రమాలతో సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు.

భీమేశ్వరాలయాన్ని సందర్శించిన మంత్రి రోజా

మంత్రి రోజాకు ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ ఇఒ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి, సినీనటి ఆర్కే రోజా శనివారం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆమెకు ఆలయ అధికారులు రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ స్వాగతం పలికారు. అనంతం మంత్రి రోజా ఆలయంలో పూజలు చేశారు. మంత్రి రోజాకు స్వామివారి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని ఆలయ ఇఒ పి. తారకేశ్వరరావు అందజేశారు. ఆమె వెంట ఆర్‌డిఒ సుధా సాగర్, రామచంద్రపురం తహశీల్దార్ ఎం.వెంకటేశ్వర రావు, రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి, మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ తదితరులు ఉన్నారు. రామచంద్రపురం సిఐ ఎం దుర్గారావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ద్రాక్షారామ విచ్చేసిన సందర్భంగా మంత్రి రోజా విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో ఇక్కడ ఆలయానికి వచ్చి ప్రదోషకాల పూజలు చేస్తానని అన్నారు. వైఎస్ జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ద్రాక్షారామ భీమేశ్వర స్వామివారిని కోరుకున్నానని తెలిపారు.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - బిక్కవోలు

మండలంలోని తొస్సిపూడిలో సాయిరాం రైస్ మిల్లు వద్ద లారీ ఢీకొని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామచంద్రపురానికి చెందిన గుత్తుల కృష్ణ తన భార్య లక్ష్మీతో కలిసి బైకుపై దోసకాయ పల్లిలో బంధువుల ఇంటికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తొస్సిపూడిలోని సాయిరాం రైస్ మిల్లు వద్దకు వచ్చేసరికి బైకును వెనక నుంచి కర్రలు లోడుతో వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మి (65) అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. బిక్కవోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కృష్ణను 108లో అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు.

విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న ఎంపిపి తదితరులు

ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్లోనూ, ప్రస్తుతం వేమగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయినిగా పనిచేసి, 40 ఏళ్ల సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన అజ్జరపు విజయలక్ష్మి సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు శనివారం ఆమెను ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి అంబటి భవాని పాల్గొని ప్రసంగించారు. ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మికి దక్కుతుందన్నారు. విజయలక్ష్మి, భర్త కృష్ణమూర్తితో కలిపి ఇద్దరిని ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ప్రధానోపాధ్యాయిని పివిఎస్ఎస్.సుందరి, ఉపాధ్యాయులు పాపాజీ, ఎవిఎడిస్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, ఉపాధ్యాయులు విలర్, గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం, కోటిపల్లి అబ్బు, వ్యాయామ ఉపాధ్యాయులు అని శ్రీనివాస్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అమలాపురంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ నేతలు

ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఈదరపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి ఘనంగా జరుపుకున్నారు. పండ్లు పంపిణీచేశారు.కార్యక్రమంలో నాయకులు ఎసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి జనరల్ సెక్రెటరీ మహబూబ్ ఆరిఫ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాస్, అమలాపురం కన్వీనర్ వాకపల్లి రాంబాబు, మండల అధ్యక్షులు సాధనాల చిన్న సత్యనారాయణ, నిమ్మకాయల ప్రసాద్, ఆకుల వెంకటరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును ముమ్మిడివరం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణ లో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర రావు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గెడ్డం సురేష్ బాబు, పి.ఉదయ భాస్కర వర్మ, వడ్డీ నాగేశ్వరరావు, కంచుస్తంభం సోని, గోడి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

అంగర పిహెచ్‌సిలో గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారిణి డాక్టర్ పి.రత్నకుమారి ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండపేట గైనకాలజిస్ట్ డాక్టర్ కన్యాకుమారి 72 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో హైరిస్క్ గర్భిణులను 16 మందిని గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు, లేబరేటరీ పరీక్షలు జరిపి వారికి మందులను అందజేశారు. గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యం పట్ల పాటించవలసిన జాగ్రత్తలు, తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత , ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణులకు ఎంపిహెచ్ఇఒ జిత్తుగ మల్లికార్జునుడు, అంగరకు చెందిన రాగం రామచంద్రరావులు ఏర్పాటు చేసిన పలు రకాల పండ్లు, బ్రెడ్స్ , బిస్కెట్లు అందజేశారు. అలాగే మాచరమట్లలు గ్రామానికి చెందిన జిత్తుగ వెంకన్న చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 మంది బోధ వ్యాధిగ్రస్తులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

మల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురంలో ఉన్న మల్లమ్మ అమ్మవారి వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

అన్నదాతల ఆశలు ఆవిరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తుపాను ప్రభావంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. జిల్లావ్యాప్తంగా కళ్లల్లో ధాన్యం తడిసిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. బియ్యం ధరలు పెరగడంతో ధాన్యానికి డిమాండ్ పెరిగింది. అయితే ఒక వైపు ప్రకృతి వైపరీత్యం, మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంలా మారింది. గత వారంలో తుపాను కారణంగా కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడే వరి పైర్లు నేలవాలడంతో పాటు, ధాన్యం రాశులు, అరటి, కూరగాయల పంటలు తదితర ఉద్యాన పంటలకు సైతం నష్టం వాటిల్లింది. ప్రభుత్వం సకాలంలో స్పందించి నిబంధనలను సడలిస్తే రైతులు తుపానుకు ముందే ఒబ్బిడి చేసుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. తేమ శాతం పేరుతో తాత్కారం చేయడంతో రైతులు ఆరబెట్టేందుకు అవస్థలు తప్పలేదు. మరో వైపు తుపాను సాకుతో వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటనష్టం గణన త్వరితగతిన ప్రారంభించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

అంగన్‌వాడీలు సమ్మెకు సమాయత్తం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ అంగన్‌వాడీలు చేపట్టిన ఆందోళనలు మిన్నంటాయి. గత 3 నెలలుగా దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తాజాగా సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు జిల్లా వారీగా చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం స్పందించలేదు. దీంతో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో వందలాది మంది అంగన్వాడీలు కదం తొక్కారు. అంగన్‌వాడీలకు మద్దతుగా పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు వెంటనడిచాయి. పాలక ప్రభుత్వాలకు హెచ్చరిక చేశాయి. ఈ వారంలో సమ్మెకు పిలుపు ఇచ్చినప్పటికీ తుపాను నేపథ్యంలో బాధితులకు పౌష్టికాహారం అందించాలనే సత్సంకల్పంతో తమ సమ్మెను 12వ తేదీకి వాయిదా వేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలుకోరుతున్నారు.

దిగివస్తున్న కూరగాయల ధరలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. గత నెల రోజులుగా ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విదితమే. టమోటా రూ.50 చొప్పున, కిలో మిర్చి రూ.80 చొప్పున కొనుగోలుదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.80 మార్కు దిగిరావటంలేదు. ఉల్లి ధరలు కేజీ రూ.60కి చేరాయి. టమోటా, ఉల్లిపాయలు ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటుటంతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇక ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. తుపాను నేపథ్యంలో తాజాగా కూరగాయల తోటలకు పంటనష్టం వాటిల్లింది. దీంతో మరి కొన్ని రోజులపాటు ఈ ధరలు నేలను తాకే అవకాశం లేదని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి ధరలు అదుపులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వణికిస్తున్న చలి

జిల్లాను చలి వణికిస్తోంది. ఒక వైపు శీతాకాలం మరోవైపు తుపాను కారణంగా రాత్రివేళ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. దీనికితోడు పొగమంచు కూడా ఉండటంతో తెల్లవారుజామునే ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే సంకోచిస్తున్నారు. మరోవైపు సీజనల్ వ్యాధులు ముసురుతున్నాయి. దీంతో ఆసుపత్రులకు వరుసలు తీస్తున్నారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. సౌకర్యాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాల్సి ఉంది.

విద్యార్థుల ఉజ్వల భవితకు గ్రంథాలయాలు పునాది

చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి-మామిడికుదురు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రంథాలయాలు పునాదిగా దిశానిర్దేశం చేస్తాయని ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. పాశర్లపూడి లంకలో దాతలు రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన దివంగత వుండ్రు సూర్యనారాయణ స్మారక గ్రంథాలయ భవనాన్ని శనివారం సిఎస్ కెఎస్.జవహర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు మనం సమకూర్చే ఆస్థి విద్య అని దాని ద్వారానే అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి కేబుల్ నెట్ వర్క్ ద్వారా డిజిటల్ సేవలు అందించబోతున్నామన్నారు. డాటా కుటుంబ సభ్యులు ఐఎఎస్‌లు ఉండ్రు నీరజ, రాజశేఖర్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుతం విద్యార్థులకు గ్రంథాలయాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించుటకు తొలిసారిగా గ్రామీణ ప్రాంతంలో గ్రంధాలయ భవనం ఏర్పాటు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఐఎఎస్ ఉండ్రు లక్ష్మీ కాంతారావు, ఐఎఎస్. నీలిమ, డిపిఒ కష్ణకుమారి, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, ఎంపిటిసి సభ్యులు చెరుకూరి పార్వతీ సత్తిబాబు, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.


పాశర్లపూడి గ్రంథాలయంలో తొలి సంతకం చేస్తున్న సిఎస్ కెఎస్.జవహర్‌రెడ్డి

సిఎస్‌ను కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

జిల్లాకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని శనివారం వైసిపి రాష్ట్ర సెక్రటరీ కోరుకొండ సత్యనారాయణ, వైసిపి ఐ.పోలవరం మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సిఎస్‌ను దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.


జవహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైసిపి నాయకులు

బాధితులకు ఎంఎంసి చైర్మన్ సాయం

ప్రజాశక్తి-ఐ. పోలవరం

ఇటీవల అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న రెండు కుటుంబాలకు ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసరాలు శనివారం అందజేశారు. మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో పితానివారిపాలెం గ్రామానికి చెందిన యనమదల సత్యనారాయణ అనారోగ్యం కారణంగా కాలు పోగొట్టుకున్నారు. వీరేశ్వరస్వామి ప్రాంతానికి చెందిన మామిడి శెట్టి సింహాద్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ కాళ్లు, చేతులు పనిచేయడం లేదు. బాధితుల కుటుం బాలకు ఒక్కొక్కరికి రూ.6 వేలు నగదు, ఒక్కొక్కరికి రూ.మూడు వేల విలువ చేసే కిరాణా సరుకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మట్టపర్తి శివకుమార్, శెట్టిబలిజ సంఘ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి గణేష్, మాజీ ఎంపిటిసి సభ్యుడు కడలి ఉమామహేశ్వరరావు, మర్లపాలెం సర్పంచ్ విత్తనాల బ్రహ్మాజీ, పితాని మల్లేశ్వరరావు, దూన బోయిన మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ కుటుంబానికి సాయం అందజేస్తున్న శివన్నారాయణ

ట్రాఫిక్ అంతరాయంతో అవస్థలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మెర్లపాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఊబలంక సాయిబాబా గుడి వరకు రోడ్డులో లారీలను నిలుపుదల చేశారు. దీంతో ట్రాఫిక్ శనివారం రాత్రి వాడపల్లి వెంకన్న ఆలయానికి వెళ్లేవారు దర్శనం చేసుకుని వచ్చే యాత్రికులకు మరియు రావులపాలెం నుంచి బొబ్బర్లంక మీదుగా రాజమహేంద్రవరం కొవ్వూరు నిడద వోలు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. ఊబలంక రాంపులో ఇసుక కోసం లారీలు కిలోమీటర్ మేర నిలుపుదల చేయడంతో ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు సుమారు రెండు గంటల పైనే ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడ్డారు.

ఉనికిని చాటుదాం

▸ ఎంపీ బోస్ ▸ నేడు శెట్టిబలిజల వనసమారాధన

ప్రజాశక్తి-అమలాపురం

యువత నిర్దేశిత లక్ష్యం, ఆశయం వైపు నడిపించే దిశగా శెట్టిబలిజల ఉనికిని చాటుతామని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. అమలాపురం పట్టణం లోని కొంకాపల్లి సత్తెమ్మ గుడి వద్ద ఉభయ తెలుగు రాష్ట్రాల కార్తీక మాస శెట్టిబలిజ వనసమారాధన సందర్భంగా అమ్మవారి ఆలయ ఆవరణలో వాసంశెట్టి సత్యం అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం శనివారం జరిగింది. ఆదివారం కొంకాపల్లి సత్తెమ్మ గుడి వద్ద నిర్వహించే వనసమారాధన ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పిల్లి సుభాష్ చంద్ర బోస్, తెలంగాణ రాష్ట్ర శెట్టి బలిజ సంఘ నాయకులు గుత్తుల మీరా కుమార్ లు హాజరయ్యారు. శెట్టిబలిజ వన సమా రాధన ఆహ్వాన కమిటీ చైర్మన్, ఎస్ఎఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ శెట్టిబలిజల ఐక్యత చాటి చెప్పేందుకే వన సమారాధన అని అన్నారు. ఇది రాజకీయ సమీకరణ కాదని, సంవత్సరంలో ఒకసారి అయినా శెట్టిబలిజల ఆత్మీయ కలయిక ద్వారా తమ హక్కులను సాధించుకోవచ్చు అని అన్నారు. ముఖ్యం గా యువకులు మోటారు వాహనాలు సైలెన్సర్లు తీసేసి రావద్దని, ఇతరులకు ఏ విధమైన ఇబ్బందులు కలగ కూడదని అయన సూచించారు. ఈ వన సమారాధనకు వైజాగ్, విజయవాడ, తెలంగాణ రాజమహేంద్రవరం, కాకినాడ జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుండి శెట్టిబలిజ సంఘీయులు పాల్గొంటారని అన్నారు. జిల్లాలోని శెట్టిబలిజ సోదర సోదరీమణులు పాల్గొని విజయ వంతం చేయాలని సుభాష్ కోరారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడ శెట్టిబలిజ సంఘాన్ని దివంగత దొమ్మేటి వెంకట రెడ్డి స్థాపించి సంఘ అభివద్ధికి విశేష కషి చేసారని తెలిపారు.అలాగే హైదరాబాద్ నుండి అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులు విచేస్తారని మీరకుమార్ అన్నారు. ఈ కార్యక్రమం జనసేన నాయకులు పితాని బాలకృష్ణ, వాసంశెట్టి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్

ఘనంగా 'కాపు' వన సమారాధన

ప్రజాశక్తి-అమలాపురం

కార్తీకమాసం సందర్భంగా అమలాపురంలో ఆదివారం కాపు సామాజిక వర్గం నిర్వహించిన 'కార్తీక వనసమారాధన' కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. తెలగా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక 'మెట్ల సత్యనారాయణ రావు' కాపు కళ్యాణ మండపం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపు నేతలు మాట్లాడుతూ...కోవిడ్ కారణంగా కొంత కాలం వనసమారాధన నిర్వహించలేక పోయామని కోవిడ్ అనంతరం గత సంవత్సరం నుంచి నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న వనసమారాధనకు కోనసీమ వ్యాప్తంగా కాపు సామాజిక వర్గీయులు పార్టీలకు అతీతంగా తరలి వచ్చారన్నారు. సుమారు 15 వేలమంది ఈ సమారాధనలో పాల్గొన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాపు నేతలు బోనం కనకయ్య, మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, చిక్కాల గణేష్, నల్లా స్వామి, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణుమూర్తి, యేడిద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాయి ఆర్థో ట్రామాకేర్ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సాయి ఆర్థో ట్రామాకేర్ ఆస్పత్రి 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, 28వ కౌన్సిలర్ మొండి భవానితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు మాట్లాడుతూ డాక్టర్ రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత రక్తదాన శిబిరాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ రాము సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పెంకే గంగాధర్, వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సీతిని సూరిబాబు, సాధనాల శివ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

షేక్ అన్వర్ భాషా, S/o. బషీర్ సాహెబ్, డో.నెం. 76-2-4, గోరక్షణపేట, రాజమండ్రి, తూ॥గో॥ జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **9135/1993 నెంబర్లు** గల ఒరిజినల్ ఇంటి దస్తావేజులు **1-12-2023వ తేదీన** నేను నా ఇంటి నుండి తాడితోట సెంటర్‌లో జిరాక్స్ తీయించుకొని వచ్చుచుండగా తాడితోట సెంటర్ మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. ఎవరికైన పై నెంబరు ఒరిజినల్ ఇంటి దస్తావేజులు దొరికినయెడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

షేక్ అన్వర్ భాషా
డో.నెం. 76-2-4, గోరక్షణపేట
రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 90304 12326

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

మా ఆస్తి తాలూకు ది. 08-11-1971 తేది గల ఒరిజినల్ రిజిస్టర్డ్ పారిఖత్తు దస్తావేజు (దస్తావేజు నెం. 1616/1971, ఎస్.ఆర్.ఓ., పెద్దాపురం) ది. 06-12-2023వ తేదీని ఆర్.బి.కొత్తూరు నుండి పెద్దాపురంలో నేను జిరాక్స్ నిమిత్తం వెళ్లుచుండగా దారిలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపర్చవలెను.

గుణ్ణం మధు ప్రియ,
భర్త: గుణ్ణ సతీష్‌కుమార్
డోరు నెం.10-64, యార్లగడ్డ వారి వీధి
జి.మేడపాడు (సామర్లకోట మండలం)
సెల్: 9494406268

ప్రకటన



కీ॥శే॥ యనమదల సూరన్న (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మండలం, సమనస పంచాయతి, రంగాపురం గ్రామ కాపురస్తులు యనమదల సూరన్న, S/o. చంద్రయ్య గారి భార్య మాణిక్యం గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా భర్త **యనమదల సూరన్న** రంగాపురం గ్రామంలో మా ఇంటి వద్ద 11-4-1993 సం॥రంలో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: యనమదల మాణిక్యం
డోరు నెం. 6-14, రంగాపురం గ్రామం
సమనస పంచాయతి, అమలాపురం రూరల్ మండలం
సెల్: 83339 61469

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : పిఠాపురం
H.M.O.P. No. 153/2023

Between :
PURITIPATI LAKSHMAREDDY ...Petitioner
and
PURITIPATI LOVA LAKSHMI ...Respondent

To,
Puritipati Lova Lakshmi,
W/o. Lakshmareddy,
Ambativari Veedhi, Jamulapalli Village,
Pithapuram Mandal, Kakinada District.

పై పిటీషనరుకు, మీకు జరిగిన వివాహమును రద్దు చేయమని Divorce కోరుచూ పై కోర్టునందు పిటీషను దాఖలు చేయగా **ది. 14-12-2023కు** మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. మీరు కోర్టువారు పంపిన నోటీసు తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు **ది.14-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఎదుట మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. అట్లు కాని యెడల సదరు వ్యాజ్యం మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు //

పడాల రవి, అడ్వకేట్
డో.నెం. 1-5-10, M.R. పేట
పిఠాపురం.
పిఠాపురం
ది.08-12-2023
సెల్: 98480 11614

వేలం నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 4/2019, O.S. 176/2010

బిట్వీన్:
అన్నందేవుల వెంకటరావు ...D.Hr/వాది
మరియు
భూడిద లక్ష్మి ...J.Dr./ప్రతివాది

To:
J.Dr: భూడిద లక్ష్మి, (భర్త) రాజబాబు, డోరు నెం. 7-1-400/25/2, సర్కిల్ నెంబరు: 7, ఎస్.ఆర్.నగర్, తూర్పు శ్రీనివాస కాలనీ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

దావాలో గ్రాంటు కాబడిన డిక్రీ ప్రకారం బాకీ సొమ్ము వసూలు కొరకు E.P. షెడ్యూలు ఆస్తిని వేలం వేయమని D.Hr కోరగా మీ అభ్యంతరము తెలుపుటకు **ది. 11-12-2023వ తేదిని కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి తెలుపుకోవలెనని, ఈ వేలం నోటీసు ద్వారా తెలుపడమైనది. లేనిచో మీ పరోక్షమున E.P. తీర్మానము కావునని, ఈ ప్రకటన ద్వారా కోర్టు వారి ఆర్డరు ప్రకారము మీకు తెలియజేయడమైనది.

డి.వి.ఎస్.ఎస్.రామచంద్రరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
పెద్దాపురం, సెల్: 9985691536

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 172/2023,
I.A. No. 173/2023 in
O.S. No. 355/2023

Between:
Smt. Kotturi Lakshmikantham, W/o. KLN Murthy (late), aged 67 years, Occ: House wife, Dr.No. 65-9-4F, GFB, Sneha Apartment, Near GPT, Ashoknagar, Kakinada - 533003, A.P.
...Petitioner/ Plaintiff
AND
R-1: Kalluri Yashpal Reddy, S/o. Kalluri Sesha Reddy (late), Dr.No. 47-2-9, Y-Junction, Chittoori Residency, Rajahmundry 533103.
...1st Respondent/ Defendant

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి
05-12-23
జి.ఆనంద్‌కుమార్
అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9908484801

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
O.P. No. 152/2023

బిట్వీన్:
ఎద్దు అప్పలరాజు -పిటీషనర్
మరియు
ఎద్దు (బండి) సంధ్య -రెస్పాండెంటు

ఎద్దు (బండి) సంధ, భర్త: ఎద్దు అప్పలరాజు, తండ్రి: బండి కామేశ్వరరావు, గృహిణి, వయస్సు 22 సం॥లు, డోర్ నెంబర్: 4-0, జామ్ తోట, కొత్త కందరాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు గల పిటీషనులో పైన తెలుపబడిన కోర్టులో మీరు రెస్పాండెంటు అయి వున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలుపబడినది ఏమనగా పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 18-12-2023వ తేదీన పై కేసులో మీకు వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు ప్రత్యక్షంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని వచ్చి మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నా తెలుపగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రచురించడమైనది)

వాయిదా తేది: 18-12-2023

గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 8121678123

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతీ కాపురస్తులైన పల్లి అప్పలనాయుడు, వాడుకొనుచున్న నా యొక్క అను నాకు గల 369/2015 నంబరు కలిగిన ఇంటి స్థలం దస్తావేజులు 20-11-2023వ తేదీన మా ఇంటి నుండి బాలాజి చౌక్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం తీసుకురాగా పడిపోయినవి. కావున ఆచూకీ తెలిసినవారు ఈక్రింద అడ్రస్‌కు తెలియజేయగలరు.

పల్లి అప్పలనాయుడు
డో.నెం. 2-208, షిరిడి నగర్
ఏలేశ్వరం గ్రామం, ఏలేశ్వరం మండలం
కాకినాడ జిల్లా, పిన్: 533429
సెల్: 94414 63379

బహిరంగ ప్రకటన

నా క్లయింటు దుగ్గిరాల రాణి, W/o. శ్రీనివాసరావు, వాదాలకుంట, గోపాలపురం మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా, నా క్లయింటుకు సంబంధించిన పబ్లిక్ నోటీసు జారీ చేయబడినది.

నా క్లయింటు భర్త అయిన దుగ్గిరాల శ్రీనివాసరావు గారు తన భార్య అయిన దుగ్గిరాల రాణి గారికి ఈ క్రింది షెడ్యూల్ ప్రాపర్టీ Sattlement deed గా Doc No. 6558/2023, Date: 30-10-2023 న వ్రాసి ఇచ్చారు. ఆ డాక్యుమెంట్‌కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ తేది. 18-11-20006, Doc. No. 3326/2006, dt. 21-07-2023 న వాదాలకుంట నుండి గోపాలపురం బైక్ పైన వెళ్ళుతుండగా మార్గ మధ్యలో ఎక్కడో జారిపోయినది. ఎవరికైనా దొరికిన లేక ఎటువంటి అభ్యంతరం ఉన్ననూ ఈ ప్రకటన ఇచ్చిన 7 రోజుల లోపుగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

<u>షెడ్యూలు</u>

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, అనంతపల్లి SRO Limits, వాదాలకుంట గ్రామం, స్థలం నందు 484 Sq.yards extent D.No. 1-115, R.S. No. 277 హద్దులు.
తూర్పు: దుగ్గిరాల రాంబాబు గారి స్థలం.
పడమర: జుజ్జవరపు బ్రహ్మన్న వగైరాల స్థలం.
ఉత్తరం: రాజా వీధి.
దక్షిణం: దుగ్గిరాల రంగారావు గారి ఇల్లు, స్థలం.

పమ్మి వి.నాగ వీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ప॥గో॥జిల్లా, సెల్: 7702311197

PUBLIC NOTICE

The Public Notice is given in instructions of my client Smt. Duggirala Rani, W/o. Srinivasa Rao, Vadalakunta Village, Gopalapuram Mandalam, East Godavari District.

That my client have below mentioned schedule property under settlement deed Doc. No. 6558/2023 executed by Duggirala Srinivasa Rao to that document the Link Document date 18-11-2006, Doc. No. 3326/2006. We lost during my clients transit by two wheeler to Gopalapuram on 21-07-2023 therefore the public notice is issued to all that anybody has custody of the said original lost document over the schedule property they shall come forward with documentary proof within seven days of tis notice to the under signed. Else of shall be demand that there are no claims or objection over the schedule property and transaction wioll be proceed with.

SCHEDULE

East Godavari Di., Gopalapuram Mandalam, Ananthapalli SRO limits Vadalakunta extention of 484 sq.yards site Door No. 1-115, R.S. No. 277 of Vadalakunta bounded:

EAST: Site of Duggirala Rambabu.
SOUTH: Site & House of Duggirala Rangarao.
NORTH: Raja Street.
WEST: Site of Jujjavarapu Brahmanna others.

PAMMI V.NAGA VEERABHADRUDU
Advocate, Tadepalligudem
W.G.Dist., Cell: 7702311197

<u>బహిరంగ వేలం ప్రకటన</u>
మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 13/2021 in
O.S. No. 67/2019

Between:
కందుల సత్యనారాయణ, S/o. బుచ్చియ్య, వయస్సు 65 సం॥లు, MIG-112, వ్యాపారం, నెం. 1-99/1, వ్యవసాయం, APHB Colony, పాలకొల్లు, పాలకొల్లు JCJ. ...DHR /ప్రతివాది
AND
సాగి వీర వెంకట సత్య సాయిబాబా వర్మ, S/o. నరసింహ రాజు, వయస్సు 56 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 2-107, సత్తెమ్మ తాడి వద్ద, గోగన్నమఠం, మామిడికుదురు మండలం, రాజోలు JCJ.
...J.Dr/ప్రతివాది

పై నెంబరు పిటిషన్‌లో డిక్రీ బాకీ రాబట్టుకొనే నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన J.Dr/ప్రతివాది తాలూకు E.P. షెడ్యూలు దాఖల స్థిరాస్తిని బహిరంగంగా పై కోర్టు వారి ఎదుట వేలం వేయుటకు తీసుకుని రాబడినది. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ దిగువ షెడ్యూల్ దాఖల స్థిరాస్తిని **ది. 20-12-2023వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** వేలం వేయుదురని ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు పై తేదీన హాజరై వేలం పాటలో పాడుకొనవచ్చును. ఇతర వివరాలకు DHR/ వాది గారి అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

<u>వేలపు ఆస్తి వివరములు</u>

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (తూర్పుగోదావరి జిల్లా) మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-రిజిస్ట్రార్ చేరిన గోగన్నమఠం గ్రామపంచాయితీలో చేరిన గోగన్నమఠం గ్రామం తాలూకు ఇళ్ళ స్థలం జిరాయితీ మెరక ఆర్.స. నెం. 156/5లో య. 0-27 సెంట్లు, 1307 చదరపు గజాలుకు హద్దులు.
తూర్పు: సాగి వరహాలరాజు గారి భూమి.
దక్షిణం: పంట కాలువ.
పడమర: భూపతిరాజు కొండలరాజు గారి భూమి.
ఉత్తరం: భూపతిరాజు కొండలరాజు గారి భూమి.

ఇందలి నానావిధ ఫలవృక్షములు మరియు సమస్త ఈజిమెంటరీ హక్కులతో సహా వేలం వేయబడును.

<u>1. DHR/ వాది గారి కిమ్మత్తు: రూ. 15,00,000/-</u>
<u>2. శ్రీ కోర్టు అమీనా గారి విలువ: రూ. 20,00,000/-</u>
<u>3. మార్కెట్/ సబ్-రిజిస్ట్రార్ గారి విలువ: రూ. 16,99,100/-</u>

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఎం.వి.సత్యనారాయణ
DHR/ వాది తరుపున న్యాయవాది, రాజోలు
రాజోలు సెల్: 8919301455
02-12-2023 9440152592